హైదరాబాద్ వార్త



# సర్వేకు "సర్వం సిద్ధం"

-నేటినుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే
-ప్రతి 150 ఇళ్లకు ఒక బ్లాక్‌గా గుర్తింపు
-19,328మంది ఎన్యూమరేటర్లు ..అదనంగా మరో 20శాతం
-ఒక్కో ఎన్యూమరేటర్లకు 150
-175 కుటుంబాల సర్వే బాధ్యత
-ప్రతి పదిమంది ఎన్యూమరేటర్లకు ఓపర్యవేక్షణ అధికారి
-జిహెచ్ఎంసి పరిధిలో 28,28,682 గృహాలపై సర్వే
-నేడు జిహెచ్ఎంసి కార్యాలయంలో ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రేటర్ హైదరాబాద్ సిటీలో పకడ్బందీగా నిర్వహించేం దుకు జీహెచ్ ఎంసీ సర్వం సిద్ధం చేసింది. నేటి నుంచి చేపట్ట నున్న ఈ సర్వే కోసం విద్యా, రెవెన్యూ, సాం ఘిక సంక్షేమ తదితర శాఖలకు చెందిన దాదాపు 19,328 ఎన్యుమరేట ర్లను నియమించగా మరో 20శాతంమందిని అదనంగా ఉంచారు. గ్రేటర్ పరిధిదలోని మొత్తం 28,28,682 గృహా లపై సర్వే నిర్వహించనున్నారు. ఇందులో కం టోన్మెంట్‌లో 50,000 ఉండగా ..మిగతా 27, 76,682 గృహాలు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్నా యి. నిర్దేశిత ప్రొఫార్మా ప్రకారం అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణన చేసే అంశంపై జీహెచ్ఎంసీ ఇప్పటికే పలు దఫా లుగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టింది. బుధవారం నుంచి పక్కాగా సర్వే చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లతో జీహెచ్ఎంసీ సిద్ధంగా ఉన్నట్లు అధికా రులు వెల్లడించారు. గ్రేటర్ లోని 30 సర్కిల్స్ కి సంబంధించి మొత్తం 19 వేల మందితో సర్వే చేయించనున్నారు. ఇందులో జీహెచ్ఎంసీతో పా టు రెవెన్యూ, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ, ఆశా వర్కర్లతో పాటు ప్రైవేట్ టీచర్ల సేవలను ఈ సర్వే నిర్వహణకు వినియోగించనున్నారు. సర్వే జరుగుతున్న తీరును ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ ఫీల్డు లెవెల్ సిబ్బందికి తగిన సూచనలిచ్చేందుకు ప్రతి 10 మందిపై ఒక సూపర్ వైజర్ ను నియ మించారు. ఒక్కొక్కరికి 150 నుంచి 175 ఇండ్లలోని కుటుంబాల సర్వే నిర్వహించే బాధ్యత లను అప్పగించారు. సర్వేకి సంబంధించి ఇప్పటికే శిక్షణ ఇవ్వడంతో పాటు సంబంధించి ఫామ్స్ ని అందజేశారు.

న ర్వే



ముగిసి న

ఇం టికి సర్వే కంప్లీటెడ్ అనే స్టిక్కర్ ను అంటిం చనున్నారు. వారంలోపు సర్వే చేయాలని అధికా రులు భావిస్తున్నారు. మొత్తానికి ఈ నెలా ఖరులో గా సర్వేతో పాటు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో జీహెచ్ఎంసీ అధికారులున్నట్లు సమా చారం.

**సర్వేకి మొత్తం 75 ప్రశ్నలు..ప్రధానమైనవి 56**

కుటుంబ సర్వే కోసం మొత్తం 75 ప్రశ్నలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. 56 ప్రధానమైన ప్రశ్నలు కాగా, 19 అనుబంధ ప్రశ్నలున్నాయి. పార్ట్1, పార్ట్2 కింద ఎనిమిది పేజీల్లో ఎన్యు మరేటర్ ప్రతి కుటుం బానికి చెందిన ఆర్థిక సామాజిక సమాచారాన్ని సేకరించనున్నారు. ఇం దులో పార్ట్1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించనున్నారు. పార్ట్‌బి కిం ద కుటుంబ వివరాలను సేకరిస్తారు. కుటుంబస భ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృ భాష, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, విద్య, ఉ ద్యోగం, వృత్తి, ఆదాయం, ఇల్లు, భూములు, రిజ ర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న బ్యాంకు లోన్ల గురించి ఇన్ఫర్మేషన్ సేకరించి, డేటా రూపొందించనున్నారు. అప్పులు తీసుకున్నారా? తీసుకుని ఉంటే, ఎక్కడి నుంచి తీసుకున్నారు? అప్పులు ఎందుకు తీసుకున్నారన్న విష యాన్ని కూడా సేకరించనున్నారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలుంటే వాటి వివరాలను సైతం సేకరించనున్నారు. గ్రేటర్ లో వ్యవసాయం లేకపో వడంతో మిగతా ప్రశ్నలను అడిగి సమాచారం సేకరించనున్నారు అలాగే సేక రించిన ఎంట్రీ నిర్వాహణ బాధ్యతలను డిప్యూటీ కమిషనర్ల ఆధ్వర్యంలో సర్కిల్ స్థాయిలో నిర్వ హిస్తారు. సూపర్వేజర్లు సర్వే ఫారాలను పూర్తిగా సేకరించడం, ఎనుమలేటర్లు తప్పులేక్కుండా డేటా ఎంటీ చేయడం వంటి బాధ్యతలను నిర్వహిస్తారు.

### సర్వే ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)పరిధిలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను జిల్లా ఇంచార్జ్‌మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఉదయం 9.30గంటలకు జిహెచ్ఎం సి ప్రధాన కార్యాలయంలో లాంఛనంగా ప్రారం భించనున్నారు. కార్యక్రమానికి మేయర్‌గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభ న్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జోనల్ కమిష నర్లు, అడిషనల్ కమిషనర్లు పాల్గొననున్నారు



నాగుల చవితి సందర్భంగా నగరంలో పలు ఆలయాల్లో భక్తులు పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించిన దృశ్యాలు

## ఇవిగో అక్రమ నిర్మాణాలు.. అధికారులు ఎక్కడ ?

-కూకట్‌పల్లి జోన్‌లో ప్రజావాణి ఫిర్యాదులు బుట్టదాఖలు
-హద్దు దాటిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి..

**హైదరాబాద్, నవంబర్ 5, ప్రభాతవార్త** కూకట్‌పల్లి జోన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు కుప్పలు తెప్పలుగా వెలుస్తు న్నాయి. జోన్ పరిధిలోని మూసాపేట్ సర్కిల్ 23, కూకట్‌పల్లి 24 సర్కిళ్ళ పరిధిలో అనేక మంది టీఎస్‌బీపాస్‌తో అనుమతి తీసుకుని నిబం ధనలకు విరుద్ధంగా ఐదారు అంతస్తుల్ని నిర్మిస్తు న్నా ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న కొంద రు అధికారులు అడ్డుకోవడంలేదు. స్వయంగా జిహెచ్ఎంసి కమిషనర్ అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ఆదేశిస్తున్నా కూకట్‌పల్లి, మూ సాపేట్ జంట సర్కిళ్ళలో టౌన్‌ప్లానింగ్ అధికారు లు మామూళ్ళకే పరిమితమై పట్టించుకోకుండా కార్యాలయాలకే పరిమితం అయ్యారు. భవన నిర్మాణాలపై నిత్య పర్యవేక్షణ చేయాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు అధికారులు మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్నారు. అక్రమ నిర్మాణాలను పర్యవేక్షించే పట్టణ ప్రణాళిక విభాగంలోని కొందరు అధికారులు ఓ ధర నిర్ణ యించి అక్రమ సంపాదనే లక్ష్యంగా సాగిపోతు న్నారు. సీజ్ చేయాల్సిన కట్టడాలను కేవలం నోటీసులు జారీచేసి వాటిని అడ్డుపెట్టుకుని రూ. లక్షల రూపాయలను జేబులో వేసుకుని రూ.కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడుతూ అక్రమ నిర్మాణా లు సక్రమంగా కొనసాగేందుకు అధికారులు తమ వంతు సహకారం అందిస్తున్నారు.

**ఇవిగో అక్రమ నిర్మాణాలు.. అధికారులు ఎక్కడ..**

సర్కిల్ 23లోని కెపిహెచ్‌బికాలనీ డివిజన్ పరిధి లోని భగత్‌సింగ్ నగర్ ఫేస్ త్రీలో ప్లాట్ నెంబరు 1019లో స్టిల్ ప్లస్ టూ పర్మిషను తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా ఆరు ఫ్లోర్లు నిర్మించి నట్లు, ప్రజావాణిలో ఏడు ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చి అధికారు లు కాలయాపన చేస్తున్నారు. అదే విధంగా కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ 7వ ఫేజులో ప్లాట్ నెంబర్ 67,68లో సెట్‌బ్యాకులు లేకుండా 6ఫ్లో ర్లు వేసినప్పటికీ కనీస చర్యలు తీసుకోకపోవడం



జోనల్ కార్యాలయం

అవినీతి ఆరోపణలకు బలం చేకూరుతుంది. గోపా ల్ నగర్‌లో ఫ్లాట్ నెంబర్ 444లో 4 పర్మిషన్ గల బిల్డింగ్ 5 ఫ్లోర్లు వేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కూకట్‌పల్లి 121 డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ 5-5-35/22/ఏ ఇంటి నిర్మానానికి జి ప్లస్ 2 పర్మిషన్ తీసుకుని నిబం ధనలకు విరుద్ధంగా ఐదంతస్తుల నిర్మాణం జరుగుతున్నా పట్టించుకోవడంలేదు. అదే విధంగా వివేకానందనగర్ డివిజన్ బాగ్‌అమీర్, సుమిత్రా నగర్ పెట్రోల్ బంక్ ప్లాట్ నెంబరు 4,5లో 3-2-96/4,5 ఇంటి నెబరులో తీసుకున్న అను మతులకు విరుద్ధంగా డీవియేషన్లతో నిర్మానం చేస్తున్నా అటు జోనల్ అధికాలు కాని ఇటు సర్కిల్ అధికారులు పట్టించుకోకపోవడం గమనా ర్హం. టీఎస్‌బీపాస్‌తో అనుమతి తీసుకుని అందు కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే సదర భవనాల్ని కూల్చి వేయవచ్చు. పెద్దఎత్తున పెరుగుతున్న నిర్మాణా లకు అనుగుణంగా జిహెచ్ఎంసి ఆదాయం కూడా పెరుగాల్సి ఉంటుంది. అయితే టౌన్‌ప్లానిం గ్ విభాగంలోని కొందరు అధికారులు చేతివాటా నికి అలవాటుపడి అక్రమ నిర్మాణాలకు తమ వంతు సహకారం అందించి గ్రేటర్ ఆదాయానికి గండికొడుతున్నారు. 23,24 జంట సర్కిళ్ళలో కొన్ని బిల్డింగ్‌లు సీజ్ చేసి కొన్నింటిని వదిలి వేయడంపై జోనల్ కమిషనర్ విచారణ చేసి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకునే విషయంలో టీఎస్‌బిపాస్ చట్టంలో ఉన్న నిబంధనలను పాటించాలని, అక్రమ నిర్మానాలకు బాద్యులైన అధికారులపై శాఖ పరమైన విచారణ చేసి క్రమ శిక్షన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా అక్రమ కట్టడాలపై విజిలెన్సు అధికారులు దృష్టి సారిం చాలని పలువురు కోరుతున్నారు.

**ప్రజావాణిలో ఫిర్యాదులు బుట్టదాఖలు..**

ప్రతి సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాల యంలో జోనల్ కమిషనర్ నిర్వహిస్తోన్న ప్రజావా ణి కార్యక్రమంలో అనేక మంది అక్రమ నిర్మానాల గురించి ఆధారాలతో సహ అధికారుల దృష్టికి తీసుకువచ్చినా చర్యలు శూన్యం. చర్యలు తీసుకో నప్పుడు ఈ కార్యక్రమం ఎందుకు నిర్వహిసు న్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 4వ తేదీన జోనల్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో అక్రమ నిర్మా ణాల విషయమై ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అసలు పట్టించుకోవడంలేదని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ దృష్టికి తీసుకొచ్చారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని పలుమార్లు ప్రజావా ణితోపాటు అధికారులకు పిర్యాదు చేసినా ప ట్టిం చుకోవడంలేదని కెపిహెచ్‌బికాలనీ భగత్‌సింగ్ నగర్ ఫేజ్1 అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు.

## పార్కు చేసిన రెండు బైకుల చోరీ

**గచ్చిబౌలి, నవంబరు 5 ప్రభాతవార్త**

గచ్చిబౌలిలో ఓ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసి ఉంచిన రెండు బైకుల ను దుండగులు చోరీ చేసిన సంఘటన సంచలనం సృష్టించింది. తాపీగా నడుచుకుంటూ వచ్చిన నిందితులు రెండు వాహనాలను తీసుకొని ఉడా యించిన దృష్యాలు సీసీ కెమెరాలో రికార్డు కావడంతో ఈ విషయం వైరల్ గా మారింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘ టనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి పరిధిలోని సుదర్శన్‌నగర్ కాలనీలో ఉంటున్న ఉదయ్‌సాయి రెడ్డి, రమా కాంత్‌లు సోమవారం రాత్రి తమ బైకులను వారు ఉంటున్న ఇంటి ముందు పార్కు చేశారు. కాగా మంగళవారం తెల్లవారు జామున 3 గంటల ప్రాం తంలో తలకు హెల్మెట్ పెట్టుకొని ఒకరు, ముఖానికి ముసుగు ధరించిన మరొకరు నడుచుకుంటూ బైకులు పార్కు చేసిన ప్రదేశానికి వచ్చారు. వాహ నాల తాళాలను బ్రేక్ చేసి ఓ రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, యమహా వాహ నాలతో అక్కడి నుంచి ఉడాయించారు. నిందితులు బైకులను చోరీ చేసిన దృశ్యాలు స్థానికంగా ఉన్న సిసి కెమెరాల్లో రికార్డయ్యాయి. మంగళవారం ఉదయం బైకులు కనిపించకపోవడంతో సిసి కెమెరాలను పరిశీలించిన బాధి తులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా నిందితులు హెల్మెట్, ముసుగు ధరించి ఉండడంతో గుర్తించక లేకపోయామని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు సుదర్శన్‌నగర్ కాలనీతో పాటు ప్రధాన రహదారి మీద ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నట్లు గచ్చిబౌలి డిఐ రాజేష్ తెలిపారు.

### పాతబస్తీలో అదృశ్యమైన ఇద్దరు పదివ తరగతి బాలికలు

**చార్మినార్,నవంబరు 5 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో ఇద్దరు పదివ తరగతి విద్యార్థినులు అదృశ్యమైన సంఘటన భవానీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పాతబస్తీ తలాబ్‌కట్ట సమద్ హోటల్ ప్రాంతానికి చెందిన అల్ఫియా ఫాతిమా (14), అదే ప్రాంతానికి చెందిన నస్రీన్ ఫర్వీన్ (14) లు తలాబ్‌కట్టలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదివ తరగ తి చదువుచున్నారు. కాగా అల్ఫి యా ఫాతిమా, నస్రీన్ ఫర్వీన్‌లు ఈ నెల 3వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలు నుంచి కనిపించటం లేదు. కుటుంబ సభ్యులు వారి కోసం అన్ని చోట్ల గాలించిన ఫలితం లేక పోయింది. దీంతో అల్ఫియా ఫాతిమా, నస్రీన్ ఫర్వీన్‌లు కని పించటం లేదంటూ కుటుంబ సభ్యులు భవానీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును భవానీనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. దామోదర్ దర్యాప్తు చేస్తున్నారు.

### కొడుకు చదవలేదని ఆత్మహత్య చేసుకున్న తల్లి..

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 5, ప్రభాతవార్త :** తన కొడుకు చదువుకో కపోవడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో ఓ తల్లి ఆత్మహ త్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజు కాలనీలో ఉమా మహేశ్వర్, పుష్పలత (39) దంపతులు నివాసం ఉంటున్నారు. పుష్పలత ఈఎస్ఐ ఆసుపత్రి పనిచేస్తుంది. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండవ కుమారుడు సరిగ్గా చదవకపోవడంతో భార్య భర్తల మధ్య తరచు గొడవలు జరిగేటివి. కుమారుడు తల్లి మాటలు విన కుండా జులైగా తిరుగుతూ ఉండేవాడు. తన కుమారుడు చదువులో వెనకబ డడంతో పాటు ఆర్థిక సమస్యలు తీవ్రతరం కావడంతో సోమవారం మధ్యా హ్నం ఇంట్లో ఎవరూలేని సమయంలో చున్నీతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిం ది. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### కుటుంబ కలహాలతో వాచ్‌మెన్ ఆత్మహత్య

**చార్మినార్,నవంబరు 5 ప్రభాతలవార్త :** కుటుంబ కలహాలతో విసిగి చెంది న ఓ వాచ్‌మెన్ ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అం బేద్కర్ నగర్ నల్లబండ ప్రాంతానికి చెందిన వెంకటేష్ (48) పాత బస్తీలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. వెంకటేష్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కలరు. కాగా కుటుంబ కలహాలతో విసిగి చెందిన వెంకటేష్ సోమవారం రాత్రి 11 గంటలకు ఇంట్లో ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంకటేష్ మృతదే హాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురీ లో పోస్టుమార్టం నిర్వ హించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తులం బంగారం ఎప్పుడిస్తారు ?
### -ఎమ్మెల్యే తలసాని



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని.

**బేగంపేట నవంబరు 5,ప్రభాతవార్త**

తులం బంగారం మహిళలకు ఎప్పుడిస్తారని, మహిళలు అడుగుతున్నారని, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో బేగంపేట, రాంగోపాల్‌పేట ,మోండా మార్కెట్, బన్సీలాల్‌పేట డివిజన్‌లకు చెందిన 70మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 12చెక్కులను ఆయన అందజేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడచు పెండ్లికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్ కార్యక్రమాన్ని చేపట్టిన విషయాన్ని గుర్తు చేసారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ముందు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామని ప్రకటించి ఏడాది కావస్తున్నా ఇవ్వడం లేదని, ఎప్పుడు ఇస్తారనేది ప్రభుత్వం స్పష్టం చేయాలని లబ్ధిదారులు అడుగుతున్నారని, వివరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లాలని ఆర్ డి ఓ, తహశీల్దార్ లను ఎమ్మె ల్యే శ్రీనివాస్ యాదవ్ కోరారు. లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడంలో జాప్యం జరుగుతుందని, ఆలస్యం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్ డి ఓ సాయిరామ్, బేగంపేట, బన్సీలాల్‌పేట కార్పోరేటర్లు టి.మహేశ్వరి, కుర్మహేమలత, మాజీ కార్పోరేటర్ అత్తెల్లి మల్లిఖార్జున్‌గౌడ్, తహశీల్దార్ పాండు నాయక్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆచార్య నిత్యానందరావు నిరంతర సాహితీమూర్తి : డా. కె.వి.రమణాచారి




నిత్యానందరావు దంపతులను సత్కరిస్తున్న రమణాచారి, కిషన్‌రావు, ఓలేటి, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, నవంబరు 5 ప్రభాతవార్త :** ఆచార్య వెలుదండి నిత్యానం దరావు కేవలం ఆచార్యుడు మాత్రమే కాదు గొప్ప సాహితీవేత్త.... నిరంతర సాహితీమూర్తి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణా చారి ప్రశంసించారు. ఇలాంటి సాహితీమూర్తుల సాహిత్య, అభినందన సభలకు పెద్దసంఖ్యలో యువత హాజరై స్పూర్తినిపొంది వారూ గొప్పగా ఎదగా ల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడుతూ ఆకాంక్షించారు. తెలుగు విశ్వవిద్యాలయం యువతలో ఆ దిశలో చైతన్యం, ఆసక్తి, అనురక్తి తీసుకొ చ్చేందుకు కృషిచేయాలని నూతనంగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా పదవి చేపట్టిన నిత్యానందరావుకు సూచించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. ఓలేటి పార్వతీశం సభాధ్య క్షతన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా పదవీ స్వీకారం చేసిన ప్రముఖ సాహితీవేత్త ఆచార్య వెలుదండ నిత్యానందరావుకు జరిగిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగె డ కిషన్‌రావు, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. శ్రీరంగాచార్య, చేరాల నారా యణ, కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ఆచార్య వెలుదండ నిత్యానందరావును ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడి నిత్యానందరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

## అనాధలకు మంచి భవిష్యత్ అందించడమే లక్ష్యంగా దత్తత కార్యక్రమాలు చేపట్టాలి

-చైల్డ్ కేర్ ఇన్సిస్టిట్యూషన్స్ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించొద్దు
-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్, నవంబర్ 5,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు కోల్పోయిన అనాధ పిల్లలకు చైల్డ్ కేర్ సంస్థలు తల్లిదండ్రులు గా మారి బాగోగులు చూడడం అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఐసిపిఎస్, చైల్డ్ కేర్ సంస్థలకు లైసెన్స్ రెన్యువల్ జారీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్‌లో ఉన్న అనాధ పిల్లలకు విద్య, మంచి భవిష్యత్తు అందించేందుకు లక్ష్యంగా నిర్దేశించుకుని ప్రతి శుక్రవారం పిల్లల దత్తత కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్త భవ నాలు, మరమ్మతులు, స్థలం, వేకెన్సీ నివేదికను పంపాలని సూచించారు. పిల్లల పట్ల ఆప్యాయత, ప్రేమ కనబర్చాలని, పిల్లల బాల్యం ఆనందంగా గడిచేలా వారి బాగోగులు చూడాలన్నారు. అనంతరం హైదరాబాద్ జిల్లాలోని 50 చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ లకు కొత్త లైసెన్స్ లను కలెక్టర్ అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ చైల్డ్ కేర్ సంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లం



చైల్డ్‌కేర్ సంస్థ నిర్వహాకులకు లైసెన్స్ అందిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అక్కేశ్వర్‌రావు తదితరులు

ఘించకుండా నడపాలని సూచించారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీసీఐలు చట్ట ప్రకారం నడపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ అక్కేశ్వరరావు, డీసీపీ ఓ లు, చైల్డ్ కేర్ ఇన్నిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 5 ప్రభాతవార్త :** ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యం కోసం తల్లి వెంట వచ్చిన బాలున్ని కిడ్నాప్ కు చేసిన వ్యక్తిని అఫ్జల్‌గంజ్ పోలీసులు ఎట్టకేలకు చేధించి తిరిగి డిసిపి బాలస్వామి సమక్షంలో తల్లికి అప్పగించి కథను సుఖాంతం చేశారు. మంగళవారం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుల్తాన్‌బజార్ ఎసిపి శంకర్, సిఐ లింగేశ్వరరావుతో కలిసి ఈస్ట్‌జోన్ డిసిపి బాలస్వామి మాట్లాడుతూ అఫ్జల్‌సాగర్‌మల్లేపల్లి ప్రాంతానికి చెందిన రుబీనా బేగం భర్త మహ్మద్ సద్దాం(28)అనారోగ్యంతో భాదపడు తుండగా చికిత్సనిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తన కొడుకుతో కలిసి ఈనెల 4వతేదిన వచ్చింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సద్దాంను చూసేందుకుగాను వార్డులోకి వెళ్లింది. కొడుకు మహ్మద్ షోయబ్(4) ఆసు పత్రిలో వెయింటింగ్ హాల్‌లో కూర్చుపెట్టి వెళ్లింది. తిరిగి వచ్చే సరికి వెయింటింగ్ హాల్‌లో కొడుకు షోయబ్ కనబడక పోవడంతో ఆసుపత్రిలోని పలు చోట్ల వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో కంగారు పడిన రుబీనాబేగం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తన కొడుకు కనిపిం చడంలేదని ఫిర్యాదు చేసింది. పోలీసులు వెంటనే సిసి కెమెరాలను పరిశీలిం చారు. సిసి పుటేజ్‌లో ఓ వ్యక్తి బాలున్ని ఎత్తుకుని పోతున్న దృశ్యాలు కనిపిం చడంతో వెంటనే పోలీసులను అప్రమత్తం చేశారు. రైల్వేస్టేషన్లు, మెట్రోరైల్ స్టేషన్లు, బస్సు స్టేషన్‌లో విస్తృతంగా గాలింపు చేశారు. డబీర్‌పురా వంతెనపై




కిడ్నాప్‌కు గురైన బాలున్ని తల్లికి అప్పగించిన అఫ్జల్‌గంజ్ పోలీసులు

నుంచి బాలున్ని ఎత్తుకుని వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కువిచారించగా వరంగల్ టిచర్ ప్రాంతానికి చెందిన షేక్‌రఫీక్ ఎలియాస్ రఫీ(35)నగరానికి వచ్చి అఫ్జల్‌గంజ్ పుట్‌పాత్‌లపై ఉంటున్నట్లు పోలీసులు విచారణలో తేలింది. కిడ్నాప్‌కు గురైన బాలుడు మహ్మద్ షోయబ్‌ను తల్లి రుబీనాబేగంకు అప్పగించారు. షేక్‌రఫీక్‌పై కిడ్నాప్ కేసు నమోదు చేసి రిమాం డ్‌కు తరలించారు. అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ జి.లింగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో డిఎస్ఐ పి.రామకృష్ణ, క్రైం సిబ్బంది బి.శ్రీకాంత్, కె.విశాల్‌కుమార్, మహ్మద్ అదిల్ అహ్మద్, డి.చంద్రశేఖర్, ఉదయ్‌కుమార్‌లు కిడ్నార్ షేక్‌రఫీక్‌ను అదుపు లోకి తీసుకుని బాలుడు మహ్మద్‌షోయబ్‌ను సురక్షితంగా అప్పగించడంతో కథ సుఖాంతం కావడంతో పోలీలు ఊపిరి పీల్చుకున్నారు. చాకచాక్యంగా వ్యవహరించిన అఫ్జల్‌గంజ్ పోలీసు సిబ్బందిని డిసిపి బాలస్వామి అభినందించారు.

